క్లుప్తంగా

ఎమ్మార్పీఎస్ మద్దతు

నాగారం : కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థి మందుల సామేలుకే ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్నమాదిగ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను, వంగూరి దామోదర్, చింతకుంట్ల నరేంద్ర, బొట్టు సురేష్, ఎల పాపయ్య, బొట్టు అంజయ్య, గుండ్ల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



పార్టీలో చేరిన వారితో సర్వోత్తమ్ రెడ్డి

చివ్వెంల : కాంగ్రెస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో పలువురు నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, వేములపల్లి వాసుదేవరావు, కొండ వెంకన్న, ఎల్కపల్లి వెంకన్న, గోగుల ఈదయ్య, గోగుల వెంకరమణ, జంపాల అంజయ్య, చెరుకుపల్లి కిరణ్‌కుమార్, వీరబోయిన సైదులు పాల్గొన్నారు.

బహుజన వాదాన్ని బతికించాలి



ఓటును అభ్యర్థిస్తున్న వట్టె జానయ్యయాదవ్

భానుపురి : బహుజన వాదాన్ని బతికించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని పలు సెంటర్లలో మార్నింగ్ వాకర్స్, విద్యావంతులను, శబరి హోటల్ వద్ద పలువురిని కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులంతా ఏకమైతే రాజ్యాధికారం సాధించుకోవచ్చని అన్నారు. నియంత పాలన నుంచి విముక్తి పొందాలంటే బీఎస్పీ ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

కిషోర్‌ను గెలిపించాలి



ఓటర్లతో మాట్లాడుతున్న చాడ కిషన్‌రెడ్డి

శాలిగౌరారం : తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌ను గెలిపించాలని శాలిగౌరారం మండలంలోని తిరుమలరాయునిగూడెంలో ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గౌర వీరయ్య, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పడాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.


ఓటు అమ్ముకుంటే బతికున్నా శవంతో సమానం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

అర్వపల్లి : ఎన్నికల్లో ఓటర్లు ఓటును అమ్ముకుంటే బతికున్నా శవంతో సమానమని జై భారత్ సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు గుండు వెంకన్న అన్నారు. ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి-ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి అనే నినాదంతో అర్వపల్లిలో ఆదివారం జై భారత్ సంస్థ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఎన్నికల్లో ధనం, మద్యం ప్రవాహం, అక్రమాలకు వ్యతిరేకంగా జై భారత్ పోరాటం చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జై భారత్ బీసీ పోరాట వేదిక జిల్లా అధ్యక్షుడు దడిపల్లి వెంకట్, తుంగతుర్తి బీఎల్ఎఫ్ అభ్యర్థి ఈదురు వీరపాపయ్య, చరితశ్రీ, పోలోజు మధు, వెంకట్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకుడు

తిరుమలగిరి : జైభారత్ యూత్ ఆధ్వర్యంలో ముత్యాల నవీన్ జ్ఞాపకార్థం ఆదివారం తుంగతుర్తిలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు రక్తదానం చేశారు.

ప్రజలు అబ్బురపడేలా అభివృద్ధి



సూర్యాపేట : ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి



సూర్యాపేట : భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో..

- మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి



సూర్యాపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి సతీమణి సునీత, తదితరులు



పెన్‌పహాడ్ : మాచారంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం



సూర్యాపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు



మాట్లాడుతున్న తప్పెట్ల శ్రీరాములు

సూర్యాపేట : ప్రజలు అబ్బురపడేలా సూర్యాపేటను అభివృద్ధి చేస్తానని మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేటలో పట్టణంలోని గోల్డ్ వ్యాపారులు, భానుపురి భవన నిర్మాణ కార్మికులు, ముదిరాజ్‌లతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్మికులకు చేతినిండా పని, కడుపు నిండా తిండి పెడుతున్న పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. కేసీఆర్ పాలనలో అన్ని రంగాలకు ప్రాధాన్యం లభించిందన్నారు. శాంతిభద్రతల అదుపు కారణంగానే ప్రపంచ స్థాయి వ్యాపార సంస్థలు పట్టణానికి క్యూ కడుతున్నాయని తెలిపారు. గతంలో సూర్యాపేటలో వ్యాపారాలు చేసుకోవాలంటే బెదిరింపులు, రౌడీల మామూళ్లతో వ్యాపారులు పారిపోయేవారన్నారు. మళ్లీ అదే నాయకుడు తనకు ఓటేయాలని ప్రజల్లోకి రావడం హాస్యాస్పదమన్నారు. ఆత్మీయ సమ్మేళనంలో తనకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే బంగారు తెలంగాణ

బీఆర్ఎస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమని మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. ఆదివారం పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. సూర్యాపేట అభివృద్ధి కోసం మరోమారు మంత్రి జగదీష్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొండ్రాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విద్యార్థి యువజన ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ..

మంత్రి జగదీష్ రెడ్డి గెలుపు కోసం తెలంగాణ విద్యార్థి యువజన ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగాలంటే మంత్రి జగదీష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతుల మధు, బోల్క వెంకట్ యాదవ్, యాకయ్య, గుండాల సందీప్, రహమత్ పాషా, భాషపంగు సునీల్, బంటు సందీప్, వాసు, సూర్య నాయక్, అవినాష్, జహీర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత జగదీష్‌రెడ్డిని గెలిపించాలి

పెన్‌పహాడ్ : అభివృద్ధి ప్రదాత మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని గెలిపించాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం ప్రజలను కోరారు. ఆదివారం మండల పరిధిలోని మాచారం, భక్తాళాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించి, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జగదీష్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లక సైదమ్మ, బొబ్బయ్య, వెన్న సీతారాంరెడ్డి, న్యాయవాది గ్రంధి వెంకటేశ్వర్లు, నాగయ్య, ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి, రంగారెడ్డి, పల్లె సైదులు, బొల్లక సైదులు పాల్గొన్నారు.

జగదీష్‌రెడ్డికే తెలంగాణ ఎమ్మార్పీఎస్ మద్దతు

జగదీష్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలంగాణ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు తప్పెట్ల శ్రీరాములు అన్నారు. ఆదివారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి మాట తప్పినట్లు తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి జగదీష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, డీబీఎస్‌యూ జిల్లా ఇన్‌చార్జ్ దాసరి శ్రీనివాస్, టీఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకంటి సైదులు, జిల్లా అధ్యక్షుడు మీసాల శివరామకృష్ణ, కొండేటి సందీప్, రాంబాబు, గోపి, నాగరాజు, మాతంగి కోటమ్మ, జయమ్మ, మాణిక్యమ్మ, అక్కమ్మ పాల్గొన్నారు.

గ్రామాల్లో అల్లర్లకు పాల్పడొద్దు



అవగాహన కల్పిస్తున్న సీఐ శివశంకర్

నాగారం : ఎన్నికల నేపథ్యంలో ఎవరూ గ్రామాల్లో అల్లర్లకు పాల్పడొద్దని నాగారం సర్కిల్ సీఐ శివశంకర్ అన్నారు. మండలంలో గతంలో రౌడీషీట్‌లు, కేసులు నమోదై ఉన్నవారికి ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో అవగాహన కల్పించి మాట్లాడారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించి, ఘర్షణలు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలకు కట్టుబడి ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సైదులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కిషోర్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



తిరుమలగిరి : తొండ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కిషోర్ సతీమణి కమల

తిరుమలగిరి : బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కిషోర్ సతీమణి కమల అన్నారు. ఆదివారం తిరుమలగిరి, తొండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, కౌన్సిలర్లు పత్తెపురం సరిత, సంకెపల్లి జ్యోతి పాల్గొన్నారు.

7వ వార్డులో ప్రచారం..

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని ఆదివారం 7వ వార్డులో ఆ పార్టీ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాజమల్లు, సురేష్, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. ఆదివారం కుంచమర్తిలో ఎంపీపీ, అర్వపల్లిలో జెడ్పీటీసీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొమ్మాలలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, కోడూరులో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, కాసర్లపహాడ్‌లో బొడ్డు రామలింగయ్యయాదవ్, జాజిరెడ్డిగూడెంలో మొరిశెట్టి ఉపేందర్, తిమ్మాపురంలో వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం జరిపారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్, సర్పంచ్‌లు బైరబోయిన సునీతారామలింగయ్య, ఉగ్గం ఉపేంద్రలింగరాజు, కుంభం ఉషారాణినాగరాజు, జ్యోతిరాణి, వెంకటమ్మ, కనుకు శ్రీనివాస్, పులిచెర్ల ప్రభాకర్, కడారి నరేష్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ఆదివారం వెంపటి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పలువురు కార్యకర్తలు అంట్లుతోముతూ, కారం నూరుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అబ్బగాని పద్మసత్యనారాయణ, ఎంపీటీసీ గుండగాని వీరస్వామి, నాయకులు దేశబోయిన హరీష్, వెంకన్న, నాగయ్య, మల్లమ్మ, సుధాకర్, అవిలయ్య, వీరస్వామి, చంటి, అంజయ్య, సతీష్, రవి, అంబేద్కర్, పరశురాములు, ఉదయ్, సోమయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

నాగారం : తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం నాగారంబంగ్లా, ఈటూరు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం కర్ణాకర్, కన్నెబోయిన మల్లేష్, దోమల వెంకన్న, కన్నెబోయిన కుమార్, చిల్లర చంద్రమౌళి, యాదగిరి, ఆయా గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

గాదరి కిషోర్‌కే మాదిగ జేఏసీ మద్దతు

తుంగతుర్తి నియోజకవర్గ మాదిగ జేఏసీ మద్దతు బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌కే ప్రకటిస్తున్నట్లు నియోజకవర్గ మాదిగ జేఏసీ అధ్యక్షుడు పేరాల ప్రవీణ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే కిషోర్‌కుమార్‌కు ఓటేసి మూడోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మహేష్, వెంకటేష్, విద్యాసాగర్, సతీష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక



బీఆర్ఎస్‌లో చేరుతున్న వారితో ఎమ్మెల్యే కిషోర్ కుమార్

నూతనకల్ : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కందాల దామోదర్ రెడ్డి, సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి, బిక్కి బుచ్చయ్య, బత్తుల విద్యాసాగర్, బత్తుల సురేష్, విజయ్‌కుమార్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకునేది కాంగ్రెస్



మిర్యాలలో మాట్లాడుతున్న మందుల సామేల్



తిరుమలగిరి : మాలిపురంలో కాంగ్రెస్‌లో చేరిన 7వ వార్డు కౌన్సిలర్ కేశిడి సరళా యాదవరెడ్డి

నూతనకల్ : ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్‌దేనని తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్, కర్ణాటక మంత్రి శివరాజ్ పగాడియా అన్నారు. ఆదివారం మిర్యాల గ్రామంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మిర్యాల, లింగంపల్లి, మాచనపల్లి, బిక్కుమళ్ల, పెద నెమిల, దిర్శనపల్లి, ఎర్రపహాడ్ గ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ ప్రజలు చేస్తున్న పోరాటం, ప్రజల ఆకాంక్షను గ్రహించిన సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. అమరుల బలిదానాలతో వచ్చిన ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగుతుందన్నారు. కేసీఆర్ అనుచరులు నయాంలా వ్యవహరిస్తూ భూదందాలు, ఇసుక మాఫీయాకు పాల్పడుతున్నారని తెలిపారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు గోరుగంటి ఉషారాంకిషన్‌రావు, బొల్లెపల్లి అశోక్, గుర్రం సత్యనారాయణగౌడ్, మరాటి రామస్వామి, దరిపెల్లి వీరన్న, మెంచు చక్రయ్య, పసుల అశోక్, సురుగు రామచంద్రు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే సైనికుడిలా పనిచేస్తా

మద్దిరాల : ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే సైనికుడిలా పని చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతోపాటు చిన్ననెమిల, మామిండ్లమడవ, తూర్పు తండా, ముకుందాపురం, జి.కొత్తపల్లి, చందుపట్ల, పోలుమళ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి, అక్రమాలకు రాష్ట్ర ప్రజలు అలిసిపోయారని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన ఘనత కేసీఆర్‌దే అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరూ ఆపలేరని.. స్థానికుడినైన తనను గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలోని హామీలన్నింటిని అమలు చేస్తుందని తెలిపారు. చేయి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, జిల్లా నాయకులు ముజీబ్, నూకల జగన్‌రెడ్డి, బొబ్బిలి వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మర్త అనిత కృష్ణమూర్తి, కుతిబుద్దీన్, సుధాకర్‌రెడ్డి, వెంకటయ్య, నసీర్, రావుల గంగయ్య, మహిపాల్‌రెడ్డి, సాదం శ్రీను, నూకల జగన్‌రెడ్డి, సీపీఐ నాయకుడు మూరగుండ్ల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలే విజయానికి సోపానాలు

తిరుమలగిరి : కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలే పేదలకు శ్రీరామ రక్ష అని తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ అన్నారు. ఆదివారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ కేశిడి సరళాయాదవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దానియల్, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సామేల్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, పేరాల వీరేష్, దుంపల కృష్ణారెడ్డి, తిరుమని యాదగిరి, బత్తుల శ్రీను, మూల అశోక్ రెడ్డి, రజనీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామూహిక జన్మదిన వేడుకలు

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో మండల అధ్యక్షుడు డి.శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన నవంబర్‌లో జన్మదినం ఉన్నటువంటి 12మంది రిటైర్డ్ ఉద్యోగుల పుట్టిన రోజు వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్.సుదర్శన్ రెడ్డి, కోశాధికారి ఎస్ఏ.హమీద్‌ఖాన్, మండల కార్యదర్శి ఎస్.నాగేశ్వర్‌రావు, కోశాధికారి జి.సోమయ్య, కె.సురేందర్‌రెడ్డి, బి.వీరయ్య పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలి

- సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వరరావు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సంకినేని

దురాజ్‌పల్లి : నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలని సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం సూర్యాపేట పట్టణంతో పాటు పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనను ప్రజలు చూశారని, ఇప్పుడు బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు చేసిన అవినీతి, అక్రమాలను ప్రజలు ఒక్కసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. మళ్లీ వారే అధికారంలోకి వస్తే పరిస్థితి ఎలా ఉండనుందో గ్రహించాలని తెలిపారు. దామోదర్‌రెడ్డి పాలనలో షాడో ఎమ్మెల్యేలు అక్రమాలకు పాల్పడ్డారని, నేడు పోటీలో ఉన్న వట్టె జానయ్య నాడు దామోదర్‌రెడ్డి మనిషే కదా అని అన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి ఏనాడూ పేదల పక్షాన నిలువలేదని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ గత హామీలను అమలు చేయలేకపోయిందని అన్నారు. దళితబంధు, బీసీ బంధు ఎవ్వరికి అందిందో గ్రహించాలని ప్రజలకు సూచించారు. గత రెండు ఎన్నికల్లో ఓడినా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి జరిగిన అన్యాయంపై పోరాటం చేశానన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ప్రజలకు అవినీతి రహిత పాలన అందిస్తామని, బీసీలకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఇప్పటికే రైతులకు ఎకరాకు సరిపడే ఎరువులపై ప్రతి ఏటా 12వేల సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వస్తే రైతులకు ఉచితంగా రెండు బస్తాల యూరియా, 2 బస్తాల డీఏపీ అందించనుందని, వరికి మద్దతు ధర రూ.3,100కు పెంచనుందని తెలియజేశారు.

అండగా జన సైనికులు, ఎమ్మార్పీఎస్..

జన సైనికులు, ఎమ్మార్పీఎస్ సభ్యులు బీజేపీకి అండగా ఉన్నారని బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని కుడకుడలో 50 మంది, బొప్పారం గ్రామం నుంచి 50 మంది, పట్టణంలోని 8వ వార్డు నుంచి 100 మంది ముదిరాజ్ సంఘ సభ్యులు, 25వ వార్డు నుంచి 20 మంది యువకులు, పీక్ల తండా నుంచి 30 మంది యువకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సంకినేని మాట్లాడుతూ సూర్యాపేటలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. బీజేపీని గెలిపిస్తే సూర్యాపేటకు రైల్వే లైన్ తీసుకొస్తానని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ చేసిందేమీ లేదు

పెన్‌పహాడ్ : ప్రజల కోసం పనిచేసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఏనాడూ లేదని, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. ఆదివారం అనంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధిని చూసి ఆలోచించి ఓటు వేయాలని ఓటర్లకు సూచించారు. కాంగ్రెస్ నాయకులు అధికారదాహంతో అలమటిస్తున్నారని అన్నారు. కేసీఆర్ కుటుంబంపై చేస్తున్న ఆరోపణలను ప్రజలు గుర్తించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సాధించిన ప్రగతి దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేదని తెలిపారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, మామిడి అంజయ్య, దంతాల వెంకన్న, మామిడి పరందాములు, కట్ల నాగార్జున, పుట్ట సతీష్, మచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే హైవేల నిర్మాణం



తిమ్మాపురంలో మాట్లాడుతున్న రామచంద్రయ్య



తిమ్మాపురంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వడ్రంగి పని చేస్తున్న కడియం రామచంద్రయ్య

అర్వపల్లి : కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నియోజకవర్గంలో మూడు హైవేల నిర్మాణం జరిగిందని తుంగతుర్తి బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య చెప్పారు. తిమ్మాపురంలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నకిరేకల్-తానంచర్ల, సూర్యాపేట-జనగామ హైవేల నిర్మాణం పూర్తి కాగా గౌరెల్లి-కొత్తగూడెం హైవే నిర్మాణం జరుగుతుందని తెలిపారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో బీజేపీని గెలిపిస్తే ఈ ప్రాంతానికి రైల్వే లైను రానుందని చెప్పారు. అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో మండపం నిర్మాణానికి తాను స్వచ్ఛందంగా 36 రాతి పిల్లర్లను బహూకరించానని తెలిపారు. కడియం సోమక్క మెమోరియల్ ట్రస్టు ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతో కాలంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కోమటిపల్లి, తిమ్మాపురం, వివిధ తండాలకు చెందిన పలువురు యువకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, కూర శంకర్, నల్లు దుష్యంత్‌రెడ్డి, కీర్తి వెంకటేశ్వర్లు, జిన్న అశ్విన్, బుర్ర జనార్దన్, నల్లగుంట్ల నరేష్, బింగి రమేష్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

తుంగతుర్తి : బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యను గెలిపించాలని గోవా ఎమ్మెల్యే ఉలాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను సీఎం కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోదీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీజేపీకి ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లేపాక సాయిబాబు, ఉప్పుల లింగయ్య, పెండెం యాదగిరి, పోడేటి కనయ్య, అంబటి రమేష్, శ్రీను పాల్గొన్నారు.

సామేల్ గెలుపు కోసం కాంగ్రెస్ నాయకుల ప్రచారం



జాజిరెడ్డిగూడెంలో ప్రచారం చేస్తున్న నాయకులు

అర్వపల్లి : తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి సామేలును గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఆదివారం జాజిరెడ్డిగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ నాగమ్మ, శిగ నసీర్‌గౌడ్, దాసరి సోమయ్య, నర్సింగ కృష్ణమూర్తి, సోమిరెడ్డి, కొమిరెల్లి, మామిడి సత్యనారాయణ, బింగి కృష్ణమూర్తి, టి.జలంధర్, రాజు పాల్గొన్నారు.

తిరుమలగిరి : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ విజయం కోసం విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం అడ్డగూడూరు మండలం ధర్మారం నుంచి అర్వపల్లిలోని యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రకు స్థానిక తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, మండల అధ్యక్షుడు వై.నరేష్, 4వ వార్డు అధ్యక్షుడు బత్తుల శ్రీను పాల్గొన్నారు.

నాగారం : సామేలును గెలిపించాలని మండల కేంద్రంతో పాటు ఈటూరు తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జాజుల వీరయ్య, కడారి సోమయ్య, కన్నెబోయిన వెంకటభిక్షం, వంగూరి దామోదర్, కన్నెబోయిన యాదగిరి, సోమిరెడ్డి, వీరన్న, దశరథ, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.